క్లుప్తంగా

ఈనెల 8న సినీ సంగీత విభావరి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మంగాంధీచౌక్: స్వరసుధ మ్యూజిక్ యూనిట్ ఆధ్వర్యాన ఈనెల 8న నృత్య ప్రదర్శన, సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు కొమర్రాజు మాధవరావు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ కరపత్రాలను గురువారం విడుదల చేశాక ఆయన మాట్లాడారు. ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం చిన్నారి వినూత్న, వి.లాస్యచే నృత్య ప్రదర్శన, ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా సినీ సంగీత విభావరి ఉంటుందన్నారు. అలాగే, పలువురు కళాకారులకు సన్మానం ఉంటుందని తెలిపారు. వనం కృష్ణవేణి, పారుపల్లి సురేష్, వీ.వీ.రెడ్డి, పీ.జే.వినయ్‌కుమార్, పిన్నెల్లి యాదగిరి, కేవీ.రమణారావు పాల్గొన్నారు

ఒత్తిడిని అధిగమించాలి



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

కూసుమంచి: విద్యార్థులు పరీక్షలంటే భయం పోగొట్టుకుని మానసిక ఒత్తిళ్లను అధిగమించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిషోర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'టెలీమానసస్' కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసికంగా ఇబ్బంది పడే వారు 14416 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా వైద్యుల సలహాలు పొందవచ్చన్నారు. ప్రిన్సిపాల్ వీరభద్రరావు, వైద్యసిబ్బంది వాణి, విజయభారతి, విజయ్ పాల్గొన్నారు.

పంచాయితీకి పిలిచి దంపతులపై దాడి

నేలకొండపల్లి: పంచాయితీకి పిలిచి దంపతులపై దాడి చేసిన ఘటన మండలంలోని ముజ్జుగూడెంలో గురువారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ముజ్జుగూడెంకు చెందిన సన్నాయిల వీరభద్రం మొక్కజోన్న పంటకు నీరు పెడుతుండగా పక్కన సొందుమియా పొలంలోకి నీరు వెళ్లాయి. దీంతో పొలం వద్ద సొందుమియా కుటుంబ సభ్యులు అతనితో గొడవకు దిగటంతో పాటు పెద్ద మనుషుల వద్దకు పిలిపించారు. పెద్దల సమక్షంలో మాట్లాడుతుండగా ఆగ్రహంతో ఒక్కసారిగా వీరభద్రంతో పాటు అతని భార్య పద్మపై దాడి చేశారు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రచారం

నేలకొండపల్లి: కాంగ్రెస్ గ్యారంటీల గారడీపై క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయనున్నట్లు బీజేపీ నాయకులు తక్కెళ్లపల్లి నరేందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం 6 అబద్ధాలు.. 66 మోసాల కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, షేక్ షర్ఫోద్దీన్, ఉపేందర్‌రెడ్డి, గోవిందరావు, భువనాసి దుర్గారావు, మన్నె కృష్ణారావు, కొండా హర్ష, గెల్లా సాయి, యం.రమేష్ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	పుష్ప 2
వినోద	పుష్ప 2
సాయిరాం	పుష్ప 2
ఆదిత్య	పుష్ప 2
శ్రీనివాస	పుష్ప 2
సినీ గెలాక్సీ	పుష్ప 2

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	50	బచ్చలికూర	3
వంకాయ	20		20
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	28		20
కాకర	34	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	48	తోటకూర	3
దొండ	40		10
పొట్లకాయ	40	గోంగూర	4
చిక్కుడు	48		20
గోరుచిక్కుడు	28	మెంతికూర	2
క్యాబేజీ	28		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	38		40
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	64		25
బీన్స్	58	-ఖమ్మం వ్యవసాయం	

తెరిచేది లేదు.. చదివేది లేదు

మూతబడుతున్న పార్కుల్లోని గ్రంథాలయాలు

- సీనియర్ సిటిజన్స్, మహిళలకు అసౌకర్యం
- పట్టించుకోని అధికారులు
- లైబ్రరీ సెస్ మాత్రం వసూలు



జమలాపురం కేశవరావు పార్కులో మూసి ఉన్న గ్రంథాలయం

ఖమ్మంమయూరిసెంటర్: విజ్ఞాన బాండాగారాలైన గ్రంథాలయాలకు గ్రహణం పట్టింది. సమకాలీన అంశాలతో పాటు చరిత్ర, ఇతర విలువైన సమాచారాన్ని అందించే గ్రంథాలయాలు మూతపడుతున్నాయి. పలు పార్కులతో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రజల కోసం గ్రంథాలయాలను ప్రారంభిస్తే ఎవరూ పట్టించుకోకపోవడంతో వాటిని తెరిచేవారే కరువయ్యారు. ప్రధాన గ్రంథాలయం తెరుస్తున్నా.. డివిజన్లలో ఏర్పాటు చేసినవి మూతపడుతున్నాయి.

పర్యవేక్షణ లేక.. తెరుచుకోక..

ఎంతో ముందుచూపుతో ఏర్పాటుచేసిన గ్రంథాలయాలు నేడు నిరుపయోగంగా మారాయి. అందరికీ అవసరమని నగరంలోని పలు ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయగా చాలామంది అక్కడకు వచ్చి పుస్తకాలు, మ్యాగజైన్లు, న్యూస్ పేపర్లను చదివేవారు. రానురాను వీటిపై పర్యవేక్షణ తగ్గిపోవడంతో అప్పుడప్పుడు మాత్రమే తెరుచుకోవడం మొదలైంది. పాఠకులు వచ్చిన సమయంలో అవి మూసి ఉండడంతో వారు రావడం తగ్గించారు. దీంతో ఇప్పుడు వాటిని తెరుచుకోవడమే మానేశాయి.

అందరికీ అందుబాటులో..

అందరికీ అవసరమయ్యేలా నగరంలోని పలు డివిజన్లలో గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు. ప్రధానంగా పార్కుల వద్ద ఏర్పాటు చేసిన గ్రంథాలయాలు పార్కుకు వచ్చే సీనియర్ సిటిజన్స్, మహిళలు, విద్యార్థులకు ఉపయోగపడతాయని ఉద్దేశించి ప్రారంభించారు. కానీ గాంధీచౌక్‌లోని గెల్లా కేశవరావు పార్కు, మహిళా లైబ్రరీ, గాంధీనగర్‌లోని లైబ్రరీలతో పాటు ఇంకా పలు లైబ్రరీల తలుపులు తెరుచుకోవడం లేదు. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. పార్కుకు వచ్చే ప్రజలు పలుమార్లు అడిగినా సరైన సమాధానం రావడం లేదు. పార్కులు మూసినప్పటికీ లైబ్రరీ సెస్ మాత్రం వసూలు చేస్తూనే ఉండడం గమనార్హం.

సెస్ వసూళ్లవుతున్నా..

ఇంటి పన్నులతో పాటు గ్రంథాలయ సెస్‌ను వసూలు చేస్తున్నారు. పన్నులో 8 శాతం అదనంగా వసూలు చేస్తే గ్రంథాలయాల అభివృద్ధి, నిర్వహణ కోసం వినియోగించాల్సి ఉంది. నగరంలో గ్రంథాలయ సెస్ ద్వారా సుమారు రూ.2 కోట్లకు పైగా నగదు వసూళ్లవుతోంది. అయినా అధికారులు ఈ నిధులను వీటిని కేటాయించడం లేదు. కేఎంసీ జనరల్ ఫండ్‌తో గ్రంథాలయాలను అభివృద్ధి చేసి, స్థానికులకు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు చేసినా.. జిల్లా గ్రంథాలయాల సంస్థ నుంచి రావాల్సిన వాటా మాత్రం విడుదల కావడం లేదు. దీంతో నగరంలోని గ్రంథాలయాలకు కనీసం వార్త పత్రికలు వేయించేందుకు కూడా నిధులు లేకుండాపోయింది. కోట్ల రూపాయలు సెస్ వసూలు చేస్తున్నా.. కనీస సౌకర్యాలు కల్పించడం లేదని నగరంలోని సిటిజన్స్ ఆరోపిస్తున్నారు. దీనిపై కేఎంసీ అధికారులను వివరణ కోరగా.. గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, పార్కుల్లో నిర్మించిన అన్ని గ్రంథాలయాలను తెరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అంతేకాక సీనియర్ సిటిజన్స్, మహిళలు, చిన్నపిల్లలు కూర్చుని చదువుకునేలా పుస్తకాలు, పేపర్లు ఏర్పాటు చేస్తామన్నారు.

కొనుగోళ్లలో ఇబ్బందులు కలిగించొద్దు..

- ఎమ్మెల్యే కనకయ్య



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

కామేపల్లి: ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కామేపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యాన ముచ్చర్లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో అద్భుత విజయాలు సాధించిందని, ప్రధానంగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. ధాన్యాన్ని ఎండబెట్టి తీసుకొచ్చినట్లయితే నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ తరుగు తీయకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. రాయల మాట్లాడారు.. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో హామీలను పక్కాగా అమలు చేసి తీరుతామన్నారు. అనంతరం మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి లింగయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్ని లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, ఏఓ భూక్యా తారాదేవి, సీఈఓ గాదె నాగయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, నాయకులు మద్దినేని రమేష్‌బాబు, దమ్మలపాటి సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మయ్య, బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్‌నాయక్, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, గుగులోత్ గబ్రూనాయక్, మాలోత్ బాషింగ్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదినం సందర్భంగా మొక్క నాటండి

- డీఎంహెచ్‌ఓ కళావతిబాయి



మొక్క నాటుతున్న డీఎంహెచ్‌ఓ కళావతిబాయి

రఘునాథపాలెం: ప్రతి ఒక్కరూ జన్మదినం సందర్భంగా మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని డీఎంహెచ్‌ఓ కళావతిబాయి అన్నారు. గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదినం సందర్భంగా వి.వెంకటాయపాలెం పల్లె దవాఖానాలో ఆమె మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందు నాయక్, డీపీవో దుర్గ, వీవీపాలెం ఎంఎల్‌హెచ్ మౌనిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గోలి రమాదేవి, ఆరోగ్య పర్యవేక్షకులు తాళ్లూరి శ్రీకాంత్, పద్మ, ఏఎన్‌ఎంలు పుష్పవతి, పర్వీన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రశాంతంగా నిర్వహించాలి



రఘునాథపాలెం: మాట్లాడుతున్న అశోక్‌కుమార్



తిరుమలాయపాలెం: సమావేశంలో మాట్లాడుతున్న సిలార్‌సాహెబ్

రఘునాథపాలెం: ఈ నెల 7న మొదలుకానున్న సీఎం కప్ క్రీడాపోటీలను గ్రామ, మండల స్థాయిలో ప్రశాంతంగా పూర్తిచేయాని ఎంపీడీఓ అశోక్‌కుమార్ సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని పాఠశాలల పీఈటీలతో గురువారం సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యధికంగా క్రీడాకారులు హాజరయ్యేలా చూస్తూ మండలం నుంచి ఎక్కువ మంది జిల్లా స్థాయికి ఎంపికయ్యేలా పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ రాములు, పీఈటీలు, పాల్గొన్నారు.

7న పోలింగ్ బూత్‌ల ముసాయిదా..

మండలంలోని 37 పంచాయతీలకు సంబంధించి పోలింగ్‌బూత్ ముసాయిదా జాబితా ఈనెల 7న విడుదల చేస్తామని ఎంపీడీఓ అశోక్‌కుమార్ తెలిపారు. మొత్తం 308 బూత్‌ల ముసాయిదా విడుదల చేశాక అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు వెల్లడించారు.

తిరుమలాయపాలెం: సీఎం కప్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. మండలంలోని తిరుమలాయపాలెం, కాకరవాయి, బీరోలు, జల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలల నందు క్రీడల నిర్వహణ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్ పీవీ.రామకృష్ణ, ఎస్సై జగదీశ్, పీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నేత మృతిపై సంతాపం



ఉత్తరారెడ్డి (ఫైల్)

తిరుమలాయపాలెం: మండలంలోని బీరోలుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండా ఉత్తరారెడ్డి(85) గురువారం మృతి చెందారు. ఆయనకు కుమారులు రఘురాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఉన్నారు. కాగా, ఉత్తరారెడ్డి మృతదేహం వద్ద మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ కంచర్ల ధర్మారెడ్డి, పీపుల్స్ వార్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్, బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి, అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు వివిధ పార్టీల నాయకులు బెల్లం శ్రీనివాస్, మండడి ఇజ్రాయిల్, విక్రంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీను, తుళ్లూరు నాగేశ్వరరావు, అరుణారెడ్డి, కమటం లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి నివాళులర్పించారు.

వేతనాలు ఇప్పించాలని కార్మికుల ఆందోళన

ఖమ్మంమయూరిసెంటర్: పార్కుల్లో, గార్డెన్స్‌లో పనులు చేస్తున్న తమకు వేతనాలు ఇవ్వడం లేదని, కాంట్రాక్టర్‌ను అడిగితే బిల్లులు రావడం లేదని చెబుతున్నారని, తమ వేతనాలు ఇప్పించాలని కార్మికులు గురువారం ఆందోళన చేశారు. కొన్ని నెలలుగా వేతనాలు రావడం లేదని కార్మికులు కేఎంసీ కార్యాలయంకు వచ్చి ఆందోళన వ్యక్తం చేశారు. కమిషనర్ అభిషేక్ అగస్త్యను కలిసి తమ సమస్యను వివరించారు. వేతనాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

డంపింగ్‌యార్డ్‌కు వెళ్లలేం..

చెత్తసేకరణ వాహనాలను రాపర్తినగర్ మీదుగా డంపింగ్‌యార్డ్‌కు వెళ్లనివ్వడంలేదని, స్థానికులు అడ్డుకుంటున్నారని, తాము ఆ రోడ్డులో వెళ్లలేమని డ్రైవర్లు కేఎంసీలో ఆందోళన చేశారు. స్థానికులు వాహనాలను అడ్డుకోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని, ఇలా అయితే వాహనాలను రాపర్తినగర్ మీదుగా డంపింగ్‌యార్డ్‌కు వెళ్లలేమని అధికారులు ఎదుట వాపోయారు. సమస్యను పరిష్కరిస్తామని డ్రైవర్లకు అధికారులు హామీ ఇవ్వడంలో ఆందోళనను విరమించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ సరిత

తిరుమలాయపాలెం: మండలంలోని జల్లెపల్లి, దమ్మాయిగూడెం, బీరోలు, రాజారం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూసుమంచి ఏడీఏ బి.సరిత గురువారం పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎరువుల కేంద్రాలను పరిశీలించి ఎరువుల స్టాకు రిజిస్టర్లు బిల్ పుస్తకాలను తనిఖీ చేసి నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బీరోలు గ్రామంలో వరల్డ్ సాయిల్ హెల్త్ డే సందర్భంగా బీరోలు రైతు వేదికలో రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతూ.. రసాయనికి ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను వాడి భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. పంట అవశేషాలు కాల్చొద్దని, కాల్చడంతో భూమిలో ఉన్న సూక్ష్మజీవులు చనిపోవడమే కాకుండా అవశేషాల్లో ఉన్న పోషకాలు, సేంద్రియ పదార్థం కాలి బూడిదై భూమి ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. అనంతరం మట్టి నమూనాలు తీసే విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సీతారాంరెడ్డి, ఏఈఓలు నవనీత, సౌమ్య, లంక రమేష్ రైతులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సమితి సభ్యులు

ఖమ్మం మయూరిసెంటర్(ఖమ్మం మామిళ్లగూడెం): బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వీరనారిమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ సంఘం జిల్లా మహిళా అధ్యక్ష, కార్యదర్శులు భుక్య ఉపేంద్రాబాయి, జ్యోతి కోరారు. ఈ మేరకు గురువారం ఖమ్మం బీకేబజార్ సంఘం కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఉపాధ్యక్షుడు జాన్‌బీ, త్రివేణి కార్యదర్శి చందు, సహాయ కార్యదర్శి విజయ, లలిత సుభద్ర, నాగేంద్ర, అరుణ, మాధవి, ప్రియాంక, ఉష, తారాదేవి, సుజాత, సుజన, రమణి, సంధ్య, చంద్రశ్రీ, శ్రీదేవి, జాన్వీ, కల్పన, బుజ్జి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

దాడిలో వ్యక్తికి గాయాలు

నేలకొండపల్లి: దాడి ఘటనలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని అనంతనగర్‌లో గురువారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అనంతనగర్ గ్రామానికి చెందిన ఉపేంద్రచారీకి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి డబ్బులు ఇవాల్సి ఉండగా డబ్బులు అడిగేందుకు వెళ్లడంతో ఇరువురు దాడి చేసి గాయపరిచారు. ఈ మేరకు బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

డాబా పై నుంచి పడటంతో..

నేలకొండపల్లి మండలంలోని మండ్రాజుపల్లి గ్రామానికి చెందిన జి.ఉపేందర్ ప్రమాదవశాత్తు డాబా పై నుంచి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు అతన్ని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు.

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న రవికుమార్

రఘునాథపాలెం: విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్(ఏఎంవో) రవికుమార్ అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం ప్రాథమికోన్నత పాఠశాల, చింతగుర్తి పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నారన్నారు. హెచ్ఎం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చివరిగింజ వరకు కొంటాం..



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ తదితరులు

నేలకొండపల్లి: రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలంలోని మంగాపురంతండాలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టాలని, నిర్దేశిత తేమశాతం రాగానే కొనుగోళ్లు ఉంటాయన్నారు. అయితే, వాతావరణంలో మార్పుల నేపథ్యాన అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజారాంపేట సొసైటీ చైర్మన్ బాలాజీతో పాటు శాఖమూరి రమేష్, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సీత్యానాయక్, తేజావత్ కోటేశ్వరరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి నివాళి

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం మండల తొలి ఎంపీపీ, స్వాతంత్ర్య సమరయోధుడు కొక్కిరేణి గ్రామానికి చెందిన ఊడుగు రామయ్య మృతిచెందగా గురువారం పలువురు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, ఐఎంఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, నాయకులు బెల్లం శ్రీను, చావా శివరామకృష్ణ, రామసహాయం నరేష్‌రెడ్డి, వేముల రవి, శివలింగం, కమ్మకోమటి నాగేశ్వరరావు ఉన్నారు. మాజీ మంత్రి జలగం ప్రసాదరావు ఫోన్‌లో కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

ముందు తనిఖీలు.. వెనక వసూళ్లు



బండ్లు తీయాలని చిరు వ్యాపారులను హెచ్చరిస్తున్న ఉద్యోగులు

- వీధి వ్యాపారుల వద్ద కేఎంసీ సిబ్బంది చేతివాటం

ఖమ్మంమయూరిసెంటర్: ఓవైపు నిబంధనల పేరుతో బెదిరింపులు.. మరోవైపు తెరచాటుగా వసూళ్లకు పాల్పడుతున్న కేఎంసీ శానిటేషన్ అధికారులు, సిబ్బంది తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్ల వెంట పెట్టిన తోపుడుబండ్లను తొలగించకపోతే జరిమానా విధిస్తామంటూ గురువారం సాయంత్రం ఖమ్మం బస్ డిపో రోడ్డులో శానిటేషన్ అధికారులు, సిబ్బంది హల్‌చల్ చేశారు. డీఆర్ఎఫ్ వాహనంతో ట్రాఫిక్ పోలీస్ అధికారుల మాదిరి సైరన్ మోగిస్తూ హడావిడిగా పర్యటించారు. ఈ క్రమాన శానిటేషన్ ఉద్యోగులు తొలుత తోపుడుబండ్ల వద్దకు వెళ్లి తీయాలని హుకుం జారీ చేస్తూ ముందుకు సాగారు. కనీస సమయం కూడా ఇవ్వకపోవడంతో వ్యాపారులు ఆందోళన చెందుతుండగా.. ఆ వెనకాలే శానిటేషన్ అధికారి సహాయకుడు వచ్చి వసూళ్లకు పాల్పడినట్లు పలువురు ఆరోపించారు. కాగా, సహాయకుడిగా ఉన్న వ్యక్తి డబ్బు తీసుకుంటుండగా కొందరు వీడియో చిత్రీకరించారు. కొద్దిరోజులుగా శానిటేషన్ అధికారి ఇలా వసూళ్ల కోసం సిబ్బందిని వాడుకుంటున్నారనే చర్చ జరుగుతోంది. ఇదేక్రమాన గురువారం కూడా సిబ్బంది పండ్ల వ్యాపారుల వద్ద పండ్లు, ఇతరుల వద్ద నగదు వసూలు చేసి సదరు అధికారికి ఇచ్చారని తెలిసింది.

భూసారం కాపాడితే అధిక దిగుబడి



ఖమ్మంరూరల్: మట్టి నమూనాలపై విద్యార్థులకు వివరిస్తున్న ఏఓ ఉమానగేష్

కామేపల్లి: రైతులు భూసారాన్ని కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి అన్నారు. గురువారం స్థానిక రైతువేదికలో ప్రపంచ మృతిక దినోత్సవంలో భాగంగా భూసారం పెంపుదలకు రైతులు పాటించాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రియ, పచ్చిరొట్ట ఎరువులను వినియోగంతో భూసారం పెంచుకోవచ్చని, జీవన ఎరువులు వాడి మొక్కలకు పోషకాలను అందించవచ్చన్నారు. అనంతరం మట్టి నమూన సేకరణ చేపట్టే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ పుచ్చకాయల వీరభద్రం, మాజీ జెడ్పీటీసీ బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్‌నాయక్, రైతులు పోలూరి రామచంద్రయ్య, భాగం రంగారావు, కట్ట కిషోర్, అజ్మీరా శంకర్, రమేష్, భూక్యా శ్రీను, కొర్ర రాములు, మాధవరావు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని గోళ్లపాడులో ప్రపంచ మృత్తిక దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు వ్యయసాయ శాఖ తరఫున మట్టి ఉపయోగాలు ఏఓ ఉమానగేష్ వివరించారు. ఏఓ మాట్లాడుతూ.. నేల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, నేలతో అనేక ఉపయోగాలున్నాయన్నారు. భూసారం పెంచడంతో మంచి పంటలు పండి అధిక దిగుబడులు వస్తాయన్నారు. ప్రిన్సిపాల్ కీవంద్రరాయ్, ఏఈఓలు పాల్గొన్నారు.

కూసుమంచి: ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవాన్ని మండలంలోని కూసుమంచి, జీళ్లచెరువు, గట్టుసింగారం, నాయకన్‌గూడెం, చేగొమ్మ రైతు వేదికల క్లస్టర్‌లలో నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి ప్రాధాన్యతను ఏఓ వాణి, ఏఈఓలు రైతులకు వివరించారు. రసాయల ఎరువులు, పురుగు మందులు అధికంగా వినియోగించటం వలన నేల సాంద్రత దెబ్బతింటుందన్నారు. భూమిని కాపాడుకుంటేనే అది మానవాళిని కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రవీందర్, ప్రియాంక, సౌమ్య, సాయిరాం, వంశీ, రవికుమార్ ఉన్నారు.



కామేపల్లి: అవగాహన కల్పిస్తున్న ఏఓ తారాదేవి



కూసుమంచిలో..